వెంటాడుతున్న సమస్యలు

అభివృద్ధికి ఆమడదూరంలో పశ్చిమ ప్రాంతం

నేడు ఆదోని సబ్ కలెక్టరేట్ ఎదుట సిపిఎం మహాధర్నా

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీంతో పశ్చిమ ప్రాంతం అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. నిత్యం తాగు, సాగు నీటి సమస్యలు వెంటాడుతున్నాయి. జిల్లాలోని పలు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, పలు స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 6 నుండి జీపుజాతాలు ప్రారంభించారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

జీపు జాతాను ప్రారంభిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ (ఫైల్)

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పశ్చిమ ప్రాంతం జిల్లాలోని అత్యంత వెనుక ఉన్న ప్రాంతంగా ఉంది. పాలకుల నిర్లక్ష్యానికి, ప్రకృతి నిరాదరణకు గురి అవుతూ అభివద్ధికి ఆమడ దూరంలో ఉంది. నిత్యం కరువు ఉండటం వల్ల చేయడానికి పనులు లేక పొట్టకూటి కోసం పిల్లాపాపలతో సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఆలూరు ప్రాంతంలో అనేక వాటర్ స్కీములు ఉన్నా తాగునీటి కోసం కష్టాలు తప్పడం లేదు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అయిన ఇప్పటికీ అనేక గ్రామాలలో సరైన రక్షిత మంచినీటి సౌకర్యం లేదు. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎన్నికల్లో వాగ్దానాలు చేయడం గెలిచిన తర్వాత సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ ఆలూరు అభివద్ధిని ఆమడ దూరంలో ఉంచారు. మన ఆలూరు నుండి ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా అత్యున్నతమైన పదవులు వచ్చినా ఆ ప్రాంత అభివృద్ధి పట్ల వారికి చిత్తశుద్ధి లేకపోవడంతో అభివృద్ధి ముందుకు సాగడం లేదు. పక్కనే వేదవతి నది ప్రవహిస్తున్నా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వందల టీఎంసీల నీరు వృధాగా తుంగభద్ర నదిలో కలిసి సముద్రంలో కలుస్తున్నాయి. ఆలూరు ప్రాంత ప్రజల వరప్రసాదమైన వేదవతి ఎనిమిది టిఎంసిల నీటిని ఒడిసి పట్టుకొని రిజర్వాయర్ నిర్మించుకుంటే ఆ ప్రాంతంలో కరువును తరిమి కొట్టవచ్చు. ప్రజల అనైక్యతను ఆసరాగా చేసుకుని వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీల నుండి 3.5 టీఎంసీలకు కుదించి మనకు తీవ్రమైన అన్యాయం చేశారు. నగరడోణ రిజర్వాయర్ గత 15 సంవత్సరాల నుండి పనులు నత్త నడకన సాగుతున్నాయి. జిల్లా పశ్చిమ ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని, అందుకు వేదవతి, నగరడోనా రిజర్వాయర్లు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇప్పటికే జీపు జాతాలు నిర్వహించారు. ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయంలో ఆ జీపుజాతాలు సాగాయి. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నాను చేపట్టనున్నారు. ఈ ధర్నాలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ హాజరు కానున్నారు.

ఆదోని పట్టణ సమగ్రాభివృద్ధి కోసం..

ఆదోని పట్టణ సమగ్రాభివృద్ధి కోసం ఇప్పటికే పాదయాత్ర నిర్వహించగా సోమవారం మహాధర్నా చేపట్టనున్నారు. ప్రభుత్వ వైద్య శాశాల నిర్మాణం, నిర్వాహణ ప్రభుత్వమే నిర్వహించాలని, ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, స్త్రీల, చిన్నపిల్లల ఆస్పత్రిని జిల్లా స్థాయి ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ అన్ని రకాల జబ్బులకు వైద్యులను నియమించి, మెరుగైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయనున్నారు. కూలడానికి సిద్ధంగా ఉన్న పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పునర్ నిర్మించాలని, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పెండింగ్‌లో ఉన్న బైపాస్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని, పట్టణంలో రోడ్లు వెడల్పు చేయాలని, అన్ని వీధుల్లో రోడ్లు, మురికి కాలువలు, అండర్ గ్రౌండు డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేయనన్నారు. మంచినీటి సమస్య పరిష్కారం కొరకు అదనంగా మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించాలని, టెక్స్ టైల్ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయనున్నారు.

డిమాండ్స్ :

- వేదవతి నగరడోణ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి ఆలూరు ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించాలి.
- దేవరగట్టులో జింకల పార్కు ఏర్పాటు చేసి రైతుల పంటలను కాపాడాలి.
- గుంతలుగా ఉన్న రోడ్లకు కొత్త రోడ్లు వేయాలి.
- వాటర్ స్కీముల నుండి అన్ని గ్రామాలకు సక్రమంగా తాగు నీరు అందించాలి.
- నిరుపయోగంగా ఉన్న 100 ఎకరాల ఆలూరు చెరువును తాగునీటి కోసం సమ్మర్ స్టోరేజ్ చెరువుగా మార్చాలి.
- ఆలూరులో కొత్తగా నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించాలి. ప్రభుత్వ డిగ్రీ ఐటిఐ కళాశాలకు భవనాల నిర్మాణానికి భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి ప్రస్తుత ఐటిఐ పురాతన కళాశాల భవనానికి మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి.
- పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లించాలి. ఉపాధి హామీ పనులు 200 రోజులకు వేతనం రూ.600 ఇవ్వాలి.

మహాధర్నాను జయప్రదం చేయండి

పెండింగ్‌లో ఉన్న వేదవతి, నగరడోన రిజర్వాయర్‌కు నిధులు కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని, ఆలూరు ప్రాంతనికి సాగు, తాగునీరు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే మహా ధర్నాలో ఆలూరు ప్రాంత ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయండి.

- పి.హనుమంతు, సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి.

మహా ధర్నాకు భారీగా తరలి రావాలి

ఆదోని సమగ్రాభివృద్ధి కోసం సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలి. ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే పాదయాత్ర నిర్వహించి సమస్యలను ప్రజలకు వివరించాం. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి సాగు, తాగునీరు ఇవ్వాలి. పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి కల్పించాలని, రైల్వే ప్రాజెక్టులు నిర్మాణం పనులు మొదలు పెట్టాలని, మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ నిర్వహించే మహా ధర్నాకు భారీగా తరలి రావాలి.

- వెంకటేశులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు.

ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్లపై జాగ్రత్త..!

- కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్
- ఈజీ మనీ కోసం ఆశపడి ఖాతా ఖాళీ చేసుకోవద్దు
- ఎపికె ఫైల్స్ ఇన్‌స్టాల్ చేయొద్దు, అపరిచిత లింక్స్ క్లిక్ చేయొద్దు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రచారం చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆదివారం సోషల్ మీడియా మోసాల గురించి ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. కొన్ని నకిలీ పెట్టుబడి కంపెనీలు, సోషల్ మీడియా, టెలిగ్రామ్, వాట్సాప్ గ్రూపులు ద్వారా అత్యధిక లాభాలు లేదా గ్యారంటీ ప్రాఫిట్లు ఇస్తామని చెప్పి బాధితులను ఆకర్షిస్తున్నారని తెలిపారు. పౌరులు నిర్ధారించని ప్లాట్ఫామరమ్లలో పెట్టుబడి పెట్టకుండా, ఆన్‌లైన్ లాభ వాగ్దానాలను నమ్మకూడదని, ప్రజలకు సూచించారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కొందరు నమ్మకం కల్పించినట్టు , షేర్లు, బంగారం, ఆన్‌లైన్ ట్రేడింగ్ తదితర పేర్లతో నకిలీ వెబ్‌సైట్లు, యాప్స్ ద్వారా మోసం చేస్తున్నారన్నారు. ఇటీవల సందర్భాల్లో కర్నూలు ఎన్ఆర్ పేటకు చెందిన వ్యక్తి ఇలా ఇన్వెస్ట్‌మెంట్ లింక్‌లతో మోసపోయారన్నారు. తక్కువలో ఎక్కువ లాభాలు ఇస్తామనే వారి మాటలను నమ్మవద్దన్నారు. ఆ సంస్థ గుర్తింపు, అనుమతుల వివరాలు పరిశీలించాలన్నారు. పర్సనల్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోరాదన్నారు. సోషల్ మీడియా, ఆన్‌లైన్ ద్వారా వచ్చే లింక్స్‌ని క్లిక్ చేయకరాదన్నారు. ట్రేడింగ్ ప్లాట్ఫార్మర్లు ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు నిజమైనవో కాదో తెలుసుకోవాలన్నారు. SEBI (Securities and Exchange Board of India) వద్ద రిజిస్ట్రేషన్, లైసెన్స్ ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా వచ్చిన లింకులు లేదా ఆఫర్లను నమ్మవద్దన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గ్యారంటీగా వస్తాయని చెప్పేవారిని నమ్మొద్దని చెప్పారు. బ్యాంక్ అకౌంట్ నంబర్లు, వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. మీరు పెట్టుబడి మోసం లేదా సైబర్ మోసం ఎదుర్కొంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930కి కాల్ చేయాలన్నారు. www.cybercrime.gov.in లో కూడా ఫిర్యాదు నమోదు చేయొచ్చన్నారు. మీ సమాచారం గోప్యంగా ఉంటుందన్నారు. బాధితులు భయపడకుండా పోలీసులను సంప్రదించాలన్నారు.

పరిశ్రమలతో ఉపాధి కల్పనే లక్ష్యం

- 18 నెలల్లో రూ.10వేల కోట్ల పెట్టుబడులు
- ఇండస్ట్రియల్ హబ్‌కు అన్ని వసతులు
- ఎపిఐఐసి జోనల్ మేనేజర్ వై.మధుసూదన రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

'పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నాం. కర్నూలు జిల్లాలో గత 18 నెలలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో 8 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, 15 వేల మందికి పరోక్ష ఉపాధి కల్పించనున్నాం. మరిన్ని పెట్టుబడులను సమీకరించి జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. జిల్లాలో ఓర్వకల్ మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు అన్ని వసతులు కల్పిస్తున్నాం. అనేక పరిశ్రమలను ఏర్పాటుకు సహకారం అందిస్తున్నాం' అని ఎపిఐఐసి జోనల్ మేనేజర్ వై.మధుసూదన రెడ్డి తెలిపారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు.

ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి.?

జడ్ఎం : ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో 9700 ఎకరాల్లో నెలకొంది. జయరాజ్ ఇస్పాత్ పరిశ్రమ 400 ఎకరాల్లో నెలకొల్పారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 200 ఎకరాలు, అగస్త్య సోలార్ సెల్స్ మ్యానుఫ్యాక్చర్ 110 ఎకరాల్లో, గుట్టపాడులో 30 ఎకరాల్లో 15 సూక్ష్మ, చిన్నమధ్య తరహా పరిశ్రమలతో పాటు మరికొన్ని పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. మరో 2600 ఎకరాల్లో ఎన్ఐసిడిసి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1000 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాయి. డ్రోన్ సిటీ 300 ఎకరాల్లో కేటాయించారు. మరో నాలుగు లేక ఐదు కంపెనీలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

రైతుల నుంచి సేకరిస్తున్న భూములకు ఎంత నష్టపరిహారం చెల్లిస్తున్నారు. ఎంత వరకు చెల్లించారు.?

జడ్ఎం : ప్రభుత్వ భూమి అయితే ఎకరాకు రూ.7 లక్షల 50 వేలు, పట్టాదారు పాసు పుస్తకానికైతే ఎకరాకు రూ.17 లక్షలు చెల్లిస్తున్నాం. దాదాపు 95 శాతం బాధితులకు నష్టపరిహారం చెల్లించాం. కోర్టు కేసులు, కుటుంబ వివాదాలు వంటి వాటికి ఐదు శాతం పెండింగులో ఉండవచ్చు.

ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జడ్ఎం : ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఎపిఐఐసి ఏర్పాటు చేస్తుంది. రోడ్లు, డ్రైనేజి నిర్మించడంతో పాటు వాటర్ సౌకర్యం, సబ్ స్టేషన్ నిర్మించి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నాం. అన్ని పనులు పూర్తి చేస్తున్నాం. ఇండస్ట్రియల్ అవసరాల కోసం హంద్రీనీవా నుంచి పైప్ లైన్ ద్వారా వాటర్ అందిస్తున్నాం. ఈ పనులు 70 శాతం పూర్తయ్యాయి. మరో మూడు నెలల్లో పనులు పూర్తి అవుతాయి.

ఈ పరిశ్రమల ఏర్పాటు వల్ల ఎంత మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావచ్చు.

జడ్ఎం : 18 నెలల్లో రూ.10 వేల కోట్ల పెట్టుబడులతో ఏడు వేల నుంచి 8వేల మందికి ప్రత్యక్ష ఉపాధి, 15 వేల మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. ప్రస్తుతం జయరాజు ఇస్పాత్ కంపెనీలో సుమారు 750 మంది దాకా పనిచేస్తున్నారు.

11న వర్చువల్‌గా పలు ప్రారంభోత్సవాలు

మాట్లాడుతున్న కలెక్టర్ సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ నెల 11న జిల్లాలో పలు ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ఆర్‌టిఒలను, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారి, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్, టూరిజం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఎపిఐఐసి, ఎయిర్పోర్ట్, టూరిజంకు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నా రన్నారు. ఆయా ప్రాంతాల్లో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని టూరిజం, ఎపిఐఐసి, ఎయిర్పోర్ట్ అధికారులను ఆదేశించారు..ఈ ప్రాజెక్టుల్లో ఒక చోట ముఖ్యమంత్రి నేరుగా సంబంధిత లబ్ధిదారులు, స్టేట్‌భహోల్డర్స్ తో మాట్లాడ నున్నారని, అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అందరిని ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలు జరిగే విధంగా సమన్వయం చేసుకోవాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్‌డిఒలను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ప్రతి చోట లబ్ధిదారులు, సంబంధితులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. శిలా ఫలకాలు, ఇంటర్నెట్ కనెక్షన్, ఎల్ఇడి స్క్రీన్స్, లైవ్‌స్ట్రీమింగ్, ముఖ్యమంత్రి లబ్ధిదారులతో మాట్లాడేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్, ఆదోని ఆర్‌డిఒ అజయ్ కుమార్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, ఎపిఐఐసి జెడ్ఎం మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

'మామ్స్ కిచెన్' ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

కర్నూలు మండలం, వెంకయ్య పల్లె గ్రామానికి చెందిన స్థానిక టీడీపీ కార్యకర్త ఇస్మాయిల్‌కి చెందిన మామ్స్ కిచెన్ బిర్యానీ సెంటర్ ను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కస్టమర్లకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.

కర్నూలు జిల్లా రత్నాల పేరుతో సన్మానం

- డాక్టర్ పి.చంద్రశేఖర్, డాక్టర్ ఎస్.ఎ.సత్తార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి -కర్నూలుకార్పొరేషన్

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం, అల్పసంఖ్యాక సంక్షేమ దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా మేధావుల వేదిక ఆధ్వర్యంలో 'కర్నూలు జిల్లా రత్నాలు (Jewels of Kurnool)' పురస్కారాలను ప్రదానం చేశారు. వైద్యరంగంలో విశిష్ట సేవలందిస్తున్న డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పూల్యాల చంద్రశేఖర్, కర్నూలు మెడికల్ కాలేజీ తొలి విద్యార్థి డాక్టర్ ఎస్‌ఎ. సత్తార్‌లను ఘనంగా సన్మానించారు. వేదిక అధ్యక్షులు ఆచార్య ఎస్. మన్సూర్ రహ్మాన్ మాట్లాడుతూ, 'కర్నూలు జిల్లా విద్య, వైద్యరంగాల్లో విశిష్టమైన చరిత్ర కలిగినదన్నారు. డాక్టర్ పి.చంద్రశేఖర్ సేవలకు పద్మ పురస్కారం దక్కే అవకాశం ఉందని అన్నారు. కె.చంద్రశేఖర కల్కుర మాట్లాడుతూ, 'మౌలానా ఆజాద్ దూరదృష్టి కారణంగానే నేడు భారత యువత ప్రపంచవ్యాప్తంగా రాణిస్తోందన్నారు. డాక్టర్ సత్తార్, డాక్టర్ చంద్రశేఖర్ గురుశిష్యులుగా వైద్యరంగంలో ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖ్తర్ బాను, చిన్నరాముడు, పాపరావు, ఖుద్రతుల్లా ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ పి.చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న మన్సూర్ రెహ్మాన్

ఆర్‌యుకు స్నాతకోత్సవ శోభ

- చురుగ్గా సాగుతున్న ఏర్పాట్లు
- 12న గవర్నర్ అబ్దుల్ నజీర్ రాక
- 75 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్
- 18,396 మంది విద్యార్థులు దరఖాస్తు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీకి నాలుగవ స్నాతకోత్సవ శోభ సంతరించుకుంది. ఈ నెల 12న జరిగే స్నాతకోత్సవ ఏర్పాట్లు కూడాచురుకుగా కొనసాగుతున్నాయి. 18,396 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 75 మందికి గోల్డ్ మెడల్, పిహెచ్‌డీ డిగ్రీలతో పాటు ఇతర ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందుకోనున్నారు. రాయలసీమ యూనివర్సిటీ నాలుగవ స్నాతకోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వర్సిటీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. దాదాపుగా 11 రకాల కమిటీలను ఏర్పాటు చేసి ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వర్సిటీ ఛాన్సలర్ హోదాలో హాజరుకానున్నట్లు కూడా వర్సిటీ ఉన్నతాధికారులకు సమాచారం అందింది. ప్రముఖ టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ ఎస్ఎస్‌వి. రామకుమార్‌కు గౌరవ డాక్టరేట్ అందజేయనున్నారు.

రూ కోటి నిధులు ఖర్చు?

రాయలసీమ యూనివర్సిటీ నాలుగవ స్నాతకోత్సవానికి ఖర్చు చేసే నిధులు వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి. వేదిక ఏర్పాట్లు, అవార్డులు (బంగారు పతకాలు, రివార్డ్స్), ప్రత్యేక అతిథులకు హాస్పిటాలిటీ, ప్రింటింగ్ , స్టేషనరీ, సౌండింగ్, భద్రత, ప్రసారం, ప్రచారం తదితరాలకు ఖర్చు కానున్నాయి. అంచనా , సాధారణ ఖర్చుల విభాగాల వేదిక డెకరేషన్, టెక్నికల్‌సపోర్ట్, సౌండింగ్ సిస్టమ్, గౌరవ అతిథులకు హాస్పిటాలిటీ, బహుమతులు, డాక్టర్ డిగ్రీల ప్రదానం సంబంధిత ఖర్చులుంటాయి. దీంతో పాటు అవార్డుల ప్రింటింగ్, ధ్రువపత్రాల తయారీ, ఫొటోగ్రఫీ, మీడియా కవరేజీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నారు. ఈ స్నాతకోత్సవ నిర్వహణకు దాదాపుగా రూ.కోటి నిధులను ఖర్చు చేయనున్నట్లు సమాచారం..

స్నాతకోత్సవవానికి ఏర్పాట్లు పూర్తి

ఈనెల 12న జరిగే వర్సిటీ స్నాతకోత్సవానికి ఏర్పాట్లన్నీ పూర్తి చేశాం. విద్యార్థులకు ఎలాంటి ఆ సౌకర్యం లేకుండా చర్యలు చేపట్టాం. గవర్నర్ పర్యటన దాదాపుగా ఖరారు అయింది. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా కార్యక్రమాల నిర్వహణకు వర్సిటీ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చాం.

- వైస్ ఛాన్సలర్ వెంకట బసవరావు.

హమాలీ మహేష్ కుటుంబాన్ని ఆదుకోవాలి

రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో లారీ లోడింగ్ అన్ లోడింగ్ కార్మికునిగా గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న కల్లూరు మండలం పెద్దటేకురు గ్రామానికి చెందిన కె. మహేష్ (40) అనారోగ్యంతో మృతి చెందారు. మార్కెట్ యార్డులో పని చేస్తుండగా జ్వరం రావడంతో కర్నూలు నగరంలోని అగ్రసేని ప్రయివేటు హాస్పిటల్ లో అడ్మిట్ అయి కోలుకోలేక ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. హమాలి స్వగ్రామమైన పెద్దటేకూరు లో నిర్వహించిన అంత్యక్రియలకు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మార్కెట్ యార్డ్ యూనియన్ల గౌరవాధ్యక్షుడు టి రాముడు, ఎండి .ఆనంద్ బాబు, సిఐటియు కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు వై.నగేష్, ఆర్.నరసింహులు, ఎస్. మహమ్మద్ రఫీ, లారీ హమాలి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు, భీసన్న, కమిటీ సభ్యులు హమాలీ కార్యకర్తలతో కలిసి హాజరై కె.మహేష్ భౌతిక ఖాయంపై పూలమాలు వేసి జోహార్లు అర్పించారు. ఆయన మృతికి సంతాపాన్ని తెలిపారు. లారి హమాలి యూనియన్‌గా మట్టిఖర్చులకు ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలి కార్మికులందరికీ రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పని చేస్తూ కోందరు, ఆరోగ్యం బాగాలేక మరి కోందరు సాధారణంగా చనిపోతున్నా ప్రభుత్వానికి, మార్కెట్ యార్డు కమిటీకి, అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని విమర్శించారు. హమాలి కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న వయసులో ప్రాణాలు కోల్పోయిన కె. మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం, మార్కెట్ యార్డ్ కమిటీ ఆదుకోవాలని కోరారు. మార్కెట్ యార్డు యూనియన్ నాయకులు బి.రామకృష్ణ, నాగన్న, కేషవులు, బీరప్ప, పరమేష్,వెంకటస్వామి, కమిటీ సభ్యులు హమాలి కార్మికులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టి.రాముడు

టిడిపి మండల అధ్యక్షుడిగా నాగిరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓర్వకల్లు టిడిపి మండల అధ్యక్షుడిగా బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , టిడిపి నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కూటమి నాయకులందరిని కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. టిడిపి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన నాగిరెడ్డికి పలువురు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

సిఎం చంద్రబాబుతో నాగిరెడ్డి

మాట్లాడుతున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి : సిఐటియు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కోరుతూ కర్నూలు నగరం జోహారాపురంలో సిఐటియు నాయకులు సుధాకర్ అధ్యక్షతన నిరసన తెలిపారు. విజయ రామాంజ నేయులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు సి.నాగరాజు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు అనేక పోరాటాలు చేసి కమ్యూనిస్టు పార్టీల సహకారంతో ఏర్పడిన యుపిఎ -1 గవర్నమెంట్ లో సంక్షేమ బోర్డును సాధించుకున్నారని, ఆ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందడం వలన కార్మిక కుటుంబాలకు కొంత ఉపశమనం జరిగిందని వారు గుర్తు చేశారు, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ కార్మికుల కష్టార్జితం ద్వారా సెస్ రూపంలో వచ్చిన డబ్బును వారి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ భవన నిర్మాన కార్మికులను నష్టం చేశారని విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులను పునరుద్ధరిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర పూర్తయినా సంక్షేమ బోర్డును అమలు చేయకుండా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. భవన నిర్మాణానికి అవసరమైన ముడి సరుకుల ధరలను తగ్గించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. భవన నిర్మాణ కార్మికులు షేకామద్, షఫీ, బహదూర్, మధు, కృష్ణ, శేఖర్, ప్రసాద్, అబ్దుల్లా, వీరేష్, మౌలాలి పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలను పూడ్చిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- వెల్దుర్తి : వెల్దుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి డోన్ రైల్వే గేటు వరకు రోడ్డులో గుంతలు పడ్డాయి. దీంతో పట్టణ ప్రజలు ఈరోడ్డులో రాకపోకలకు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం టిడిపి మండల అధ్యక్షుడు బలరాంగౌడ్, సింగిల్ విందో చైర్మన్ బొమ్మురమాకాంతారెడ్డి దృష్టికి రాగా ఆదివారం వారి సొంత నిధులతో మట్టినితోలి గుంతలను పూడ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నగోపాల్ గౌడ్, ఎర్రబజారు, రామచంద్రుడు, నరేష్, రాఘవేంద్రగౌడ్, సతీష్, కిరణ్, బాబురావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

చిప్పగిరిని సందర్శించిన ఢిల్లీ ట్రైనీ కలెక్టర్లు

- ఆస్పిరేషనల్ బ్లాక్ లో వెనకబడిన మండలాలలో చిప్పగిరి ఒక్కటి
- కేంద్రం ఆదేశాల మేరకు పర్యటించిన ట్రైన్ కలెక్టర్లు

ప్రజాశక్తి-చిప్పగిరి : ఢిల్లీ నుంచి వచ్చిన ట్రైనీ కలెక్టర్లు ఆదివారం చిప్పగిరిని సందర్శించారు. మండల కేంద్రమైన చిప్పగిరిలో సీయోను ప్రార్ధన మందిరంలోకి వెళ్లారు. అక్కడ ఉన్న ప్రజలను, మహిళలను పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పై ఆరా తీశారు. ప్రజానీకానికి ముఖ్యమైన తాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం, అంశాలు చర్చించి తెలుసుకున్నారు. ఏ సమస్య ఏ డిపార్ట్మెంట్ కింద వస్తుందని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. చిప్పగిరి ఎస్‌సి కాలనీలో మురుగుకుంట ఉండి దుర్వాసన వెదజల్లుతోందని మురుగు కుంటలో నీళ్లు బయటికి పంపే విధంగా చర్యలు తీసుకోండని కాలనీవాసులు ట్రైనీ కలెక్టర్లను కోరారు. దీంతో స్పందించిన వారు గ్రామ సర్పంచి దాసరి గోవిందరాజులను పిలిపించి సమస్య అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరత ఉందని ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన వెంటనే ఎండాకాలంలో కుంటలో నీళు ఉండవు కనుక డ్రైనేజీ ఏర్పాటు చేయించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని సర్పంచి వివరణ ఇచ్చారు. తాగునీరు సమస్య వేసవిలో ఎలా ఉంటుందని అడగగా కొంతవరకు నీటి సమస్య తీవ్రంగాఉందన్నారు. 108, 104, సేవలు అందుతున్నాయా లేదా, ఆరోగ్యశ్రీ వర్తిస్తుందా లేదా అని తెలుసుకొని హెల్త్ కార్డులు ప్రతి ఒక్కరు ఉపయోగించుకునే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి వైద్యమందే విధంగా కృషి చేస్తామని ట్రైనీ కలెక్టర్లు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ సేవలు డాక్టర్లు సరిగా చూస్తున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

చిప్పగిరిలో సీయోను ప్రార్ధన మందిరంలోని ప్రజలతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్

స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని తెపారు. అదేవిధంగా రెవెన్యూ సేవలు, గ్రామపంచాయతీలో అధికారుల పనితీరు అడగగా పర్వాలేదని కాలనీవాసులు జవాబు ఇచ్చారు. ఎస్‌సి కాలనీలో పర్యటించి స్వయాన సమస్యలను తెలుసుకొని వాటిని నోట్ చేసుకొని వాటి పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామన్నారు. ఇంకా ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. చిప్పగిరి మండలం ఆస్పిరేషన్ కోఆర్డినేటర్ నరసింహ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, విఆర్‌ఒలు పెద్దన్న, గోవిందప్ప, గ్రామ సేవకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

- 12న వైసిపి ప్రజా ఉద్యమం -ఎర్రకోట రాజీవ్ రెడ్డి, ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

కూటమి ప్రభుత్వం తమ రాజకీయ లాభాల కోసమే ప్రజల ప్రాణాలతో, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని వైసిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే, వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కె. చెన్నకేశవరెడ్డి నివాసంలో, ఎమ్మిగనూరు పట్టణంలో జరగబోయే భారీ నిరసన ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను రాజీవ్ రెడ్డి ,ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి శ్రేణులతో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ నిరసన ర్యాలీ ఈనెల 12న మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నివాసం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్వహిస్తామన్నారు. కోటి సంతకాలతో ప్రభుత్వానికి హెచ్చరిక చేయనున్నామన్నారు. ఈ తప్పుడు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలిపివేయాలని కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయాలని

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎర్రకోట రాజీవ్ రెడ్డి, వైసీపీ శ్రేణులు

నిర్ణయించినట్లు "ప్రభుత్వ కళ్లు తెరిపించేంత వరకూ ఈ పోరాటం కొనసాగుతుంది" అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కామర్తి నాగేశప్ప, గడ్డం నారాయణరెడ్డి, బసిరెడ్డి కృష్ణారెడ్డి బందే నవాజ్ మన్సూర్ భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వికె ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ ప్రారంభం

- ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య

ప్రజాశక్తి -ఎమ్మిగనూరు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్‌వికె) ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను ప్రజా వైద్యులు డాక్టర్ మాలకొండయ్య ప్రారంభించారు. ఆదివారం మాదన్న అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు రామాంజనేయులు, డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలాగా ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు

ఉచిత అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ మాలకొండయ్య

పెరుగుతున్నప్పటికీ కూడా అతి తక్కువ ధరలతో పెట్టడం సంతోషమన్నారు. అంబులెన్స్ కర్నూలు జిల్లా కేంద్రానికి రూ.1800, ఆదోని డివిజన్ కేంద్రానికి రూ.1200 పేదలకు అందుబాటులో ఉండేలాగా నిర్వహిస్తున్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం వారికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ దావీదు, ఎల్లప్ప, కౌలన్న , నాగరాజు, నరసింహులు, రవి, రాకేష్, సుధాకర్, యేసు రాజు, రామాంజనేయులు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడుదాం

- గంధం ఉత్సవంలో ఉమాపతి నాయుడు

ప్రజాశక్తి - ఆదోని

లౌకిక భారతదేశంలో అన్నివర్గాల సాంప్రదాయాలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కాపాడుదామని టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు తెలిపారు. ఆదోని శివారు కొండల్లో వెలసిన తాహెర్ షా ఖాద్రి దర్గా గంధం ఉత్సవంకు

హాజరయ్యారు. దర్గాలో సాంప్రదాయబద్ధంగా పూజలు చేసి పీఠాధిపతుల ఆశీర్వాదం తీసుకొని తాహెర్ షా ఖాద్రి సాహెబ్ దర్గాను దర్శించుకున్నారు. ఉమాపతి నాయుడుకు స్వాగతం పలికి శాలువాతో పీఠాధిపతులు సన్మానం చేశారు. ఆయనతో పాటు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అరేకల్ రామకృష్ణ, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కెఎండి అల్తాఫ్ హుస్సేన్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు అప్సర బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ బాషా, సీనియర్ నాయకులు రంగన్న చౌదరీ, వలిభాయ్, జాఫర్ సాదిక్, బండి మహబూబ్ బాషా, ఖాజీపుర ఇగ్బల్, సాదుల్లా వున్నారు

సమగ్రాభివృద్ధి కోసం కదిలిన ఎర్ర సైన్యం

- వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరిని చేర్చాలి
- పందికొన రిజర్వాయర్ నుండి ఆస్పరికి పైప్ లైన్ వేసి నీళ్లు అందించాలి
- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి నారాయణ

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి మండల సమాగ్రభివృద్ధి కోసం ఎర్ర సైన్యం ఆదివారం దండుగా కదిలింది. వేదవతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చి సాగు, తాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి. నారాయణ, జిల్లా నాయకులు వీర శేఖర్‌లు పేర్కొన్నారు. మండల సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టిన పాదయాత్రకు కెవి.నారాయణ ప్రారంభించి మాట్లాడారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టరేట్ ఎదుట చేపట్టే మహా ధర్నాలో ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రెండు రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని 33 గ్రామాల్లో జీపు జాతా నిర్వహించినట్లు తెలిపారు. పందికోన రిజర్వాయర్ నుండి పైప్‌లైన్ ద్వారా మండలానికి తాగు, సాగునీళ్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనుల్లేక పొట్టకూటి కోసం కూలీలు తమ పిల్లల చదువు మాన్పించి తమతోపాటు తీసుకొని తెలంగాణ, రాయచూరు, సిరుగుంప్ప, గుంటూరు తదితర సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. గ్రామీణ ప్రాతాల్లో కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 2019లో కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి టిడిపిలోకి వస్తున్నాడు ఆయన కోసం ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని చంద్రబాబు బాబునాయుడు అప్పట్లోనే చెప్పారని గుర్తు చేశారు. కోడుమురులో నిర్వహించిన సభలో వేదవతి ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.1938 కోట్లు నిధులు కేటాయించి పూర్తి చేస్తామని వాగ్దానం చేశారన్నారు. కొంత నిధులు మంజూరు చేసినా పిల్లర్ల వరకే పరిమితమైందన్నారు. తీరా ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినా వేదవతి ప్రాజెక్టు నిర్మాణం పనుల పట్ల ఎలాంటి ప్రస్తావన ఎక్కడా చేయడం లేదని విమర్శించారు. వేదవతి పూర్తి చేసి సాగునీరు అందిస్తే తాలూకా అభివృద్ధి చెందుతుందని, వలసలు నివారించొచ్చన్నారు. తుంగభద్ర, హంద్రీనివా, వేదవతి జలాలు జిల్లా మీదుగా వెళ్తున్నా ఎందుకు ఒడిసి పట్టుకోవడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత నెల కర్నూలుకు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చినప్పుడు జిల్లా అభివృద్ధికి, ప్రాజెక్టులకు నిధులు

ఆస్పరిలో పాదయాత్రను ప్రారంభించి మాట్లాడుతున్న కెవి.నారాయణ

ఇస్తారని ఎంతగానో ఆశతో ఎదురుచూసినా జిల్లా ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. విజయవాడకు వచ్చినప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు చేతిలో చాక్లెట్, కర్నూలుకి వచ్చినప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు మెడలో దండేసి వెళ్లి పోయారేతప్పా అభివృద్ధి కోసం నిధులు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. ప్రధాన మంత్రి జిల్లా పర్యటనకు పెట్టిన రూ. 350 కోట్లు వేదవతి ప్రాజెక్టుకు కేటాయించినా పూర్తి చేసి 8టిఎంసిలతో సాగు, తాగునీళ్ల అందించవచ్చన్నారు. పాదయాత్రలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు రంగస్వామి, మండల కమిటీ సభ్యులు మల్లేష్, రామాంజనేయులు, రవి, ఈరన్న, మల్లేష్, ఉషేని, కాశన్న, వీరేష్, వెంకటేష్, రమేష్, తరుణ్, క్రిష్ణ పాల్గొన్నారు.

పాదయాత్రకు సిపిఐ నాయకుల మద్దతు..

సిపిఎం చేపట్టిన పాదయాత్రకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, మండల సహాయ కార్యదర్శి క్రిష్ణమూర్తిలు మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ వేదవతి ప్రాజెక్టు పూర్తి చేసి 8టిఎంసిల సామర్థ్యానికి పెంచి ఆస్పరి మండలానికి సాగు, తాగునీరు అందించవచ్చున్నారు. మండలంలోని చెరువులకు నీళ్ల నింపాలని డిమాండ్ చేశారు.

ఆదోని సమగ్రాభివృద్ధి కోసం పోరుబాట

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పోరుబాట పట్టింది.ప్రజల భాగస్వామ్యంతో గత మూడు రోజులుగా గ్రామాలలో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే మహా ధర్నా జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామంలో ఆదివారం మండల కార్యదర్శి లింగన్న ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమైంది. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు, పెద్ద తులం మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి జండా ఊపి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సాగునీరు, తాగునీరు కోసం రోడ్లు విద్యా, వైద్యం ఇతర మౌలిక సదుపాయాలు కల్పన తోనే ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. మెలిగనూరు దగ్గర తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మించి, కౌతాళం, ఆదోని మండలాల రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. ఆదోని కౌతాళం మండలాలు సాగునీరు సదుపాయం లేక వ్యవసాయపరంగా వెనకబడ్డారన్నారు. పక్కనే తుంగభద్ర నది ఉన్నప్పటికీ ఈ మండలాల్లో రైతాంగానికి సాగునీరు అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని, ఈ సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వందల టీఎంసీల నీరు తుంగభద్ర నది గుండా వధాగా పారిపోయిందన్నారు. ఈ నీటిని నిలుపుదల చేసుకోవడానికి మేలిగనూరు దగ్గర వరద కాలువ నిర్మాణం చేపట్టాలని కౌతాళంలో రెండు రిజర్వాయర్లు ఆదోని మండలంలో మూడు రిజర్వాయర్లు

పెద్దతుంబలం గ్రామంలో పాదయాత్ర చేస్తున్న సిపిఎం నాయకులు , కార్యకర్తలు

నిర్మించి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాగడానికి నీళ్ల లేక ప్రజానీకం చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ మండలాల్లో త్రాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఎం మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ ఈ డిమాండ్ల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఆటోలో అవగాహన జాత నిర్వహించి ప్రజలకు వివరించామన్నారు. రెండో దశలో పాదయాత్రతో సంప్రదించి ప్రజలకు వివరించి సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నామని జయప్రదం చేయాలన్నారు. ఇస్వి గ్రామము వరకు పాదయాత్ర నిర్వహించి సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం సిపిఎం సీనియర్ నాయకులు కే మల్లయ్య, కౌతాళం మండల కన్వీనర్ ఈరన్న, ఆదోని మండల కార్యదర్శి వర్గ సభ్యులు డి రామాంజనేయులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- కెజిబివి చైర్మన్ భీమన్న

ప్రజాశక్తి-నందవరం

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నందవరం కెజిబివి చైర్మన్ భీమన్న తెలిపారు. చైర్మన్ భీమన్న, వైస్ చైర్మన్ సునీత, విద్యార్థిని తండ్రి స్వరూప్ ఆదివారం కెజిబివి స్కూల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య, విద్యాభివృద్ధి కోసం స్కూల్లో ప్రతి ఒక్కరు కషి చేయాలని తెలిపారు.పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. వారి ఆరోగ్యం కొరకు శుభ్రమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని వంట సిబ్బందికి సూచించారు. స్కూల్, పరిసర ప్రాంతాన్ని శు


కెజిబివి స్కూల్‌ను తనిఖీ చేస్తున్న చైర్మన్ భీమన్న , తదితరులు

భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వంటగది, విద్యార్థులు నిద్రించెగది,ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడంలేదని, వసతి గృహంలోకి పాముల బెడద ఎక్కువైందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ దృష్టికి తెచ్చారన్నారు. సమస్యలు ఉంటే నిర్భయంగా తమ దృష్టికి తేవాలని విద్యార్థులను కోరారు. వసతి గృహంలో విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తమ ఆశ, ఆశయమ తెలిపారు.జిల్లా అధికారులు కూడా పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

IN THE COURT OF THE HONORABLE
2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE,
AT MAHABUBNAGAR
O.S. No. 143 Of 2022

Between:
Divya Sri and another ...Plaintiffs
AND
Bodi Nagaiah and others ...Defendants
To,
Jaggila Laxmi @ Bheemamma, W/o Maruti Prasanna Rao, age: 32 years, R/o H.No: 84-127/1, Sharsen nagar, Katlur,Camp-B, Kurnool.
Take notice in the above case as the notices sent through process of the court and registered post returned as un-served. Therefore, you are hereby informed through this publication that you have to appear before the above said court in person or through an Advocate on behalf of you on 19-11-2025 at 10-30 am. failing which the court will be decided the above matter on ex parte.
(By order of the court)
Sd/-
DODDY SHIVA KUMAR,
Advocate,
R/o H.No. 3-12-40, Mahabubnagar
Cell No. 98856 97791

గాజులదిన్నెలో రూ.95 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె గ్రామంలో రూ.95 లక్షల ఎంపీ నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ పనులను తెలుగు దేశం పార్టీ నాయకులు ఆదివారం భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు గ్రామంలో పర్యటన సందర్భంగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి, గ్రామంలో పారిశుధ్య సమస్యను పూర్తిగా పరిష్కరించడానికి అవసరమైన నిధులను అధికారంలోకి వచ్చిన వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన మాట మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆనతి కాలంలోనే గ్రామంలో సిసి రోడ్లు , మురుగు కాలువల నిర్మాణం కొరకు రూ.95 లక్షల ఎంపీ నిధులను మంజూరు చేశారని, ఆ పనుల

ప్రారంభానికి భూమి పూజ నిర్వహించామని అన్నారు. ఎంపీ ఎమ్మెల్యేల లకు గాజులదిన్నె గ్రామ ప్రజలు, టిడిపి నాయకుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, కైరవాడి సొసైటీ చైర్మన్ తిమ్మారెడ్డి, గోనెగండ్ల సొసైటీ చైర్మన్ ఎన్వి రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, నాయకులు రమణ, గాజులదిన్నె హనుమంతు, గంజహళ్లి కృష్ణమనాయుడు, కాంట్రాక్టర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

పజలకు రక్షణే పోలీస్ ధ్యేయం: ఎస్ఐ

ప్రజాశక్తి-సి బెళగల్

ప్రజలకు రక్షణగా ఉండి సేవలు అందించడమే పోలీసుల ధ్యేయమని ఎస్ఐవేణుగోపాల్ రాజు పేర్కొన్నారు. ఆదివారం పోలకల్ గ్రామంలో ప్రజలకు, వాహన దారులకు, బాలికలకు పోలీసు సేవలపై అవగాహన కల్పించారు. ఇందులోనే గ్రామాల్లో అసాంఘిక శక్తులను ప్రేరేపిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. మహిళలను గౌరవించాలని, బాలికలను చదివించుకోవాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం చేసి యువత నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలన్నారు. ప్రశాంత జీవితాలను గడపాలని, సమస్య తలెత్తితే పోలీసులను ఆశ్రయించాలని కోరారు.

అంచలంచెలుగా ఎదిగిన తలారి వెంకటేశ్వర్లు

-విద్యా కమిటీ చైర్మన్ నుండి మార్కెట్ యార్డ్ చైర్మన్ వరకు -నేడు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఆస్పరి

సాధారణ పేద కుటుంబంలో జన్మించిన తలారి వెంకటేశ్వర్లు రాజకీయ జీవితంలో అంచలంచేలుగా ఎదిగారు. ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు వెళుతూ తన జీవిత ప్రస్థానంలో ఎన్నో పదవులు పొందారు. విద్యా కమిటీ చైర్మన్ స్థాయి నుంచి మార్కెట్ యార్డు చైర్మన్ వరకు పదవులు పొందారు. తలారి వెంకటేశ్వర్లు ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...ఆస్పరి మండలం బిల్లేకల్లు గ్రామానికి చెందిన తలారి నరసింహప్ప, తలారి నరసమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు రెండో కుమారుడైన తలారి వెంకటేశ్వర్లు చిన్ననాటి నుంచి అందరిని కలుపుకోనుతనంతో పాటు రాజకీయాలపై ఆసక్తి ఉండేది. టిడిపి కార్యకర్తగా ఉంటూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. 1999లో ప్రాథమిక ఉన్నంత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా రాజకీయ పదవిని మొట్ట మొదటిగా పొందాడు. తన ప్రత్యేక చొరవతో ప్రాథమిక పాఠశాలను ప్రాథమిక ఉన్నంత పాఠశాలగా మంజూరు చేయించడంతో పాటు కాంపౌండ్ కూడా నిర్మించారు. కాంపౌండ్ వాల్ ప్రారంభోత్సవానికి అప్పటి ఎమ్మెల్యే ఎస్‌విసుబ్బా రెడ్డి, జడ్పి చైర్మన్ బత్తిని వెంకట రాముడు, కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడును పిలిపించి ఎంతో ఆర్భాట్టంగా చేయడంతో మండలం లో టిడిపి నాయకులుగా గుర్తింపు పొందారు. 2001లో బిల్లే కల్లు పంచాయితీ ఎస్‌సి రిజర్వేషన్ కావడంతో సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు.

ఎంపిపి జనరల్ స్థానంలో పదవి కైవసం

ఆస్పరి ఎంపిపి పదవి 2006లో జనరల్ కోటలో బిల్లేకల్లు ఎంపిటిసి కూడా జనరల్ కోట అయినప్పటికీ దళిత సామాజిక వర్గానికి చెందిన వెంకటేశ్వర్లు కూడా పోటీ చేసి గెలుపొందడమే కాకుండా జనరల్ కేటాయించిన ఎంపిపి పదవిని కైవసం చేసుకుని జిల్లాలోనే గుర్తింపు పొందాడు. 2007 నుండి 22 వరకు టిడిపి మండల కన్వీనర్ గా కొనసాగారు. 2012లో బిల్లేకల్లు పంచాయతీకి సర్పంచిగా ఆయన భార్య తలారి సంజమ్మ పోటీ చేసి గెలుపొందారు. గ్రామంలో ఉన్న చిన్నపాటి టమోటా మార్కెట్‌ను 2014లో రూ.కోటితో కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వైకుంఠం జ్యోతి, శివప్రసాద్ ల సహకారంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి పొందారు.

పంచముఖి దేవాలయంలో మేయర్ పూజలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని ముజఫర్‌నగర్‌లోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. మేయర్‌కు ఆలయ ధర్మకర్త చిలుకూరి ప్రతాప్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో ధ్వజస్తంభం సమీపంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆకాశ దీపాన్ని మేయర్ వెలిగించి ప్రత్యేక పూజలను చేపట్టారు. దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను మేయర్‌కు అందజేశారు. అనంతరం ఆలయ ధర్మకర్త మేయర్‌కు ఘనంగా శాలువాతో సన్మానించారు. మేయర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా దేవాలయంలో ఆకాశదీపం వెలిగించి లోక కళ్యాణార్థం కోసం కషిచేసిన ఆలయ పాలకమండలిని అభినందించారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గోశాల మాజీ కమిటీ సభ్యులు శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి రఘునందన్ రెడ్డి ,సీనియర్ పాత్రికేయుడు శ్రీరాములు, ఆలయ పాలకమండలి సభ్యులు అర్చకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ నందికొట్కూరు సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) నందికొట్కూరు
EA No. 31/2025 in EP No:11/2018 in
OS No. 81/2014.
బి. నాగిరెడ్డి - అర్జీదారు / డిక్రీహోల్డర్
Vs
కె. నసీమా బీ, died by her Lrs
కె. అబ్దుల్ గఫార్ died by her Lrs మరియు వగైరాలు
- రెస్పాండెంట్లు/జడ్జిమెంటు డెబిటార్లు
ఎస్. ఖమురున్నీసా భీ died by her Lrs
- 5వ రెస్పాండెంటు జడ్జిమెంటు డెబిటారు
1. షేక్ హబీబ్ S/o. Late రసూల్ మియ్యా
2. షేక్ జఫ్రుల్లా S/o. Late రసూల్ మియ్యా
3. షేక్ నూర్ S/o. Late రసూల్ మియ్యా
4. షేక్ నూరుల్లా S/o. Late రసూల్ మియ్యా
పై వారందరి చిరునామా,
H.No:76-79-276-2, వీకర్ సెక్షన్ కాలనీ,
కర్నూలు పట్టణం మరియు జిల్లా.
5వ రెస్పాండెంటు / జడ్జిమెంటు డెబిటారు గారి వారసులకు నోటీసులు
ఇందుమూలముగా 5వ రెస్పాండెంటు / జడ్జిమెంటు డెబిటారు వారసులు అయినా పైన పేర్కొన్న వారికి తెలియజేయడం ఏమనగా అర్జీదారు డిగ్రీ హోల్డర్ తన డిక్రీ బాకీ రాబట్టుటకొరకు గాను శ్రీమతి కె.నసీమాబీ గారిపై E.P. దాఖలు చేసి ఆమె మరణానంతరం ఆమె యొక్క వారసురాలిగా శ్రీమతి ఎస్.ఖమురున్నీసాబీ గారి పై E.P. దాఖలు చేయడం అయినది. సదరు శ్రీమతి ఖమురున్నీసా బీ గారు చనిపోయినందున ఆమె వారసురాలిగా మిమ్మల్ని చేర్చమని కోరుతూ పై అర్జీ దాఖలు చేయడం అయినది. సదరు అర్జీపై మీకు ఏమైనా ఆక్షేపణాలు ఉన్న యెడల మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో 18-11-2025 తేదిన ఉదయం 10:30 నిమిషములకు హాజరుకావలెను లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించగలరు.
వాయిదా:18-11-2025 ఉదయం 10:30 ని॥లకు
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
శ్రీ ఎన్. సురేష్ కుమార్,
B.Com., B.L.,
అర్జీదారు పరం న్యాయవాది
నందికొట్కూరు.

మహారాజశ్రీ నందికొట్కూరు సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్) నందికొట్కూరు
EA No. 32/2025 in EP No:57/2012 in
OS No. 19/2012.
పి.నిర్మలమ్మ. - అర్జీదారు / డిక్రీహోల్డర్
Vs
కె. నసీమా బీ, died by her Lrs
కె. అబ్దుల్ గఫార్ died by her Lrs మరియు వగైరాలు
- రెస్పాండెంట్లు/జడ్జిమెంటు డెబిటార్లు
ఎస్. ఖమురున్నీసా భీ died by her Lrs
- 5వ రెస్పాండెంటు జడ్జిమెంటు డెబిటారు
1. షేక్ హబీబ్ S/o. Late రసూల్ మియ్యా
2. షేక్ జఫ్రుల్లా S/o. Late రసూల్ మియ్యా
3. షేక్ నూర్ S/o. Late రసూల్ మియ్యా
4. షేక్ నూరుల్లా S/o. Late రసూల్ మియ్యా
పై వారందరి చిరునామా,
H.No:76-79-276-2, వీకర్ సెక్షన్ కాలనీ,
కర్నూలు పట్టణం మరియు జిల్లా.
5వ రెస్పాండెంటు / జడ్జిమెంటు డెబిటారు గారి వారసులకు నోటీసులు
ఇందుమూలముగా 5వ రెస్పాండెంటు / జడ్జిమెంటు డెబిటారు వారసులు అయినా పైన పేర్కొన్న వారికి తెలియజేయడం ఏమనగా అర్జీదారు డిగ్రీ హోల్డర్ తన డిక్రీ బాకీ రాబట్టుటకొరకు గాను శ్రీమతి కె.నసీమాబీ గారిపై E.P. దాఖలు చేసి ఆమె మరణానంతరం ఆమె యొక్క వారసురాలిగా శ్రీమతి ఎస్.ఖమురున్నీసాబీ గారి పై E.P. దాఖలు చేయడం అయినది. సదరు శ్రీమతి ఖమురున్నీసా బీ గారు చనిపోయినందున ఆమె వారసురాలిగా మిమ్మల్ని చేర్చమని కోరుతూ పై అర్జీ దాఖలు చేయడం అయినది. సదరు అర్జీపై మీకు ఏమైనా ఆక్షేపణాలు ఉన్న యెడల మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టులో 18-11-2025 తేదిన ఉదయం 10:30 నిమిషములకు హాజరుకావలెను లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించగలరు.
వాయిదా:18-11-2025 ఉదయం 10:30 ని॥లకు
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
శ్రీ ఎన్. సురేష్ కుమార్,
B.Com., B.L.,
అర్జీదారు పరం న్యాయవాది
నందికొట్కూరు.

IN THE COURT OF THE HON'BLE
PRICIPAL JUNIOR CIVIL JUDGE :
KURNOOL
O.S.NO.696
P.Ramadevi. ...Plaintiff
Vs
Pamulapati Lakshmi Narasimha Prasad and Others. ...Diffendant
3వ ప్రతివాదికి దావా సమన్సు
3) G. Srinivas Reddy, S/o G. Sambi Reddy, Hindu, Aged about 54 years, Resident of H.No.45/24-R-30-N26, Neelam Rasi Reddy Colony, K.C. Canal Line, Ashok Nagar, Kurnool City.
పై నెంబర్ దావాలో వాది ప్రతివాదులపైన ఈ క్రింది కనపరచిన అంశాలపైన
(i) declaring the plaintiff as the absolute lawful owner having right title interest and possessor of the suit schedule property,
(ii) upon declaration putting the plaintiff into peaceful possession and enjoyment of suit schedule property
(iii) consequentially declare the all sale deeds and documents bearing Doc.No.1029/2013, dated 16-02-2013 and subsequent fraudulent transactions vide bearing documents No. 1358/2014, dated 08-03-2014, document bearing No 15382/2021, dated 10-11-2021, document bearing No.448/2022, dated 11-01-2022, document bearing No.38/2018, dated 30-12-2017 in favour of defendant thereby declaring the aforesaid sale deed as illegal, null and void, not binding on the plaintiff
(iv) to grant a perpetual injunction restraining the defendant his men, agents, relatives, henchrnen, assignees, mangers, employees or any acting on behalf of or upon instruction from the defendant from interfering with the peaceful possession of plaintiff over suit schedule property, alienating creating any charge, lien, mortgage or change the nature of suit schedule property,
(v) to award costs of the suit,
దావా దాఖలు చేసినాడు. ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 24.11.20205 తేదిన పగలు 10.30 గం॥కు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల పీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
షెడ్యూలు :
The House property bearing D.No.45-24-B-10-1, plot No-2 Venkata Ramana Colony, Kurnool City, situated at within the Registration District of Kurnool, and Sub registration District of Kurnool, in Survey No.87/1, 87/2, 87/3 to an extent of 266.66 sq.yards situated within the Mamidalapadu Gram Panchayat Limits, Kurnool Mandal & District within the following boundaries.
East : Plot No.3
West : Plot No.1
North : Venkata Ramana Colony Plots,
South : 30 ft. wide road
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 24-11-2025
ఎ.ఉమాదేవి,
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

-1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-మంత్రాలయం

మూడు దశాబ్దాల తరువాత మళ్లీ ఒక్కచోట చేరిన పూర్వపు విద్యార్థుల సమ్మేళనం కనువిందు చేసింది. ఆదివారం మండల పరిధిలోని విద్యానగర్‌లోని ఎస్ఎంకెవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలిసి సంభరాలతో కుశల ప్రశ్నలు వేసుకొని సంతోషంగా గడిపారు. 1991-92 విద్యా సంవత్సరంలో పాఠశాలలో చదివిన వారు 30 ఏళ్ల తర్వాత తమ గురువులను, స్నేహితులను, పాఠశాల ప్రాంగణాన్ని మళ్లీ చూడటానికి దూరప్రాంతాల నుంచి వచ్చారు. ఒక్క క్షణం కాలం వెనక్కి వెళ్లినట్లు అందరి ముఖాల్లో బాల్యానందం మెరిసింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎం లక్ష్మి రెడ్డి అధ్యక్షత వహించారు. పూర్వ ఉపాధ్యాయులు ఎస్ఎం.సాదుల సత్యనారాయణ రెడ్డి, నారాయణరెడ్డి, ఎస్ఎం.శ్రీధర్ రెడ్డి, భారతమ్మ, గోపాల్ రెడ్డి, నాగేశ్వర్, ఎన్‌టి.ఈరన్న, దుంపాల వీరేష్, ప్రస్తుత సిబ్బంది, పూర్వ విద్యార్థులు తమ విద్యార్థి దశ అనుభవాలను, గురువుల పట్ల ఉన్న కృతజ్ఞతను స్మరించుకున్నారు. పాఠశాల మాకు విద్యనే కాదు, విలువలను కూడా నేర్పిందన్నారు. అదే మన జీవిత విజయానికి మూలాధారం అని పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి పట్ల తమ వంతు బాధ్యతగా సైన్స్ ల్యాబ్ పరికరాలు, సోషియల్ సంబంధించిన వస్తువులను పాఠశాలకు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులకు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమం చివరగా అందరూ కలిసి పాఠశాల భవిష్యత్తు అభివృద్ధికి ఏకమవ్వాలని సంకల్పబద్ధులయ్యారు. ఆనందం, ఆత్మీయత, స్మృతులు, సేవ అనే ఈ నాలుగు విలువలతో సమ్మేళనం విజయవంతంగా ముగిసింది.

అపూర్వ సమ్మేళనం

- జ్ఞాపకాలను నెమరు వేసుకున్న చిప్పగిరి జడ్‌పి పాఠశాల పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి - చిప్పగిరి

'పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంటే, కేవలం ఒక సమావేశం కాదు అది జ్ఞాపకాల ను నెమరు వేసుకున్న రోజు, బంధాల పునర్మిలనం, పాఠశాల జీవితంలోని మధుర క్షణాలను మళ్లీ స్మరించుకునే అద్భుతమైన సందర్భం' అని ఉపాధ్యాయులు మల్లన్న గౌడ్, రంగన్న, ఏకంబరం, రంగనాయకులు, రాధికా, శుభాషిణి అన్నారు. ఆదివారం చిప్పగిరి ఉన్నత పాఠశాలలో 2014-15 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాసంస్థలో నేర్చుకున్న పాఠాలు, స్నేహాలు, విలువలు ఇవే మన జీవితానికి పునాది, మరపురాని గుర్తులు అయ్యాయన్నారు. గురువుల ఆశీస్సులు, స్నేహితుల తోడ్పాటు, స్కూల్ గంటల శబ్దం, క్లాస్ రూమ్ నవ్వులు ఇవన్నీ మన హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు. వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, వ్యాపారులు, ప్రభుత్వాధికారులు, ఈ విజయాల వెనుక ఉన్న మూలం మన గురువులను గుర్తుచేసుకోవడం మన కర్తవ్యం అని పూర్వ విద్యార్థులు సుల్తాన్, రియాజ్, రాజు, దివాకర్, మల్లిక, మౌనిక, సమీరా అన్నారు. ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు , ఉపాధ్యాయులు

నిరుసన తెలుపుతున్న గంజిహాళ్లి గ్రామస్తులు

పెద్ద హరివాణంలో గజ్జెహాళ్లిని కలపొద్దు

ప్రజాశక్తి - హోళగుంద

నూతనంగ ఏర్పాటయ్యే పెద్ద హరివాణం మండలంలో గజ్జెహళ్లి గ్రామాన్ని కలపొద్దంటూ గ్రామ పెద్దలు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు ఆదివారం మండల కేంద్రంలో సమావేశమై మాట్లాడారు. మండలాలు ఏర్పాటు అయినప్పటి నుండి హోళగుంద మండలంలోనే గజ్జెహళ్లి గ్రామం ఉందన్నారు. హోళగుంద మండలంతోనే గజ్జెహళ్లి గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఏళ్ల తరబడి తాము హోళగుంద మండలంతో ముడిపడి ఉన్నామన్నారు. గ్రామాన్ని విభజిస్తూ పెద్ద హరివాణంలో కలపొద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు గజ్జెహళ్లి తిమ్మారెడ్డి, గ్రామ పెద్ద గిరిమల్ల, సర్పంచి నాగమ్మ, మాజీ ఎంపిటిసి సభ్యుడు కెంచప్ప, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇమామ్ హుస్సేన్, గ్రామ పెద్దలు కురువబీమా, పెద్దకంచప్ప, తిమ్మయ్య, కాసింసాబ్, నజీర్, బుడెన్, రంగప్ప, బొజ్జప్ప, మోజెస్, రామలింగ, లింగప్ప, దస్తగిరి, పరుసప్ప, హుసేని, సుంకప్ప, హొన్నూరు వలి, గిడ్డ లింగప్ప, ముకన్న, బసవ, ఎల్లప్ప, శివ మూర్తి, పెద్ద ముకయ్య, కాజా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు

104 భవ్య హెల్త్ సర్వీస్ కంపెనీ ఉద్యోగుల పట్ల పెత్తనం

-104 ఉద్యోగుల సెలవులపై తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా సంజీవనిగా పేరుతెచుకున్న 104 వాహనాల్లో పని చేస్తున్న సిబ్బంది మాత్రం సమస్యలు వలయంలో చిక్కుకున్నారని సిఐటియు డివిజన్ కార్యదర్శి రాముడు, 104 యూనియన్ జిల్లా కార్యదర్శి పెద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చాలిచాలని వేతనాలుతో ఉద్యోగాలు చేస్తున్నారు. అరబిందో నుండి రావాల్సిన బకాయిలు అనగా గ్రాడ్యుటీ ఎర్నడ్ లీవ్‌లు డబ్బులు విషయంలో అన్యాయం జరిగిందని,ప్రభుత్వం వెంటనే స్పందించి అరబిందో నుండి రావాల్సిన బకాయిలు ఇప్పించాలన్నారు. ప్రస్తుత యాజమాన్యం అయిన భవ్య హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగుల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగుల మీద తీవ్రమైన ఒత్తిడి పెట్టి పనిచేయిస్తూ నిబంధనలను ఏ మాత్రం పాటించటం లేదన్నారు. ఇప్పటివరకు నియామక పత్రాలు కానీ పే స్లిప్స్ కూడా ఉద్యోగులకు అందచేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ అధికారులు యాజమాన్యం యూనియన్ ప్రతినిధులుతో చర్చించి ఇఇ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము.

విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా కొత్తపల్లి హేమంత్

ప్రజాశక్తి-పత్తికొండ

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం లోని స్థానిక ధ్యాన మందిరంలో నిర్వహించిన విశ్వబ్రాహ్మణ హక్కుల పోరాట సమితి సమావేశం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు హరికృష్ణాచారి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంఘం సీనియర్ నాయకులు కొత్తపల్లి శంకరయ్య చారి మాట్లాడారు. అనంతరం ఈ కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గం అధ్యక్షుడుగా కొత్తపల్లి హేమంత్ ఆచారి, కార్యదర్శిగా బ్రహ్మయ్య చారి, పత్తికొండ పట్టణ అధ్యక్షులు మౌనేశాచారిని ప్రకటిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపకులు హరికృష్ణ ఆచారి తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

మెలుకువలు పాటిస్తే మంచి దిగుబడులు

ప్రజాశక్తి-పత్తికొండ : ప్రకృతి వ్యవసాయంలో మెలుకువలు పాటించినట్లయితే మంచి దిగుబడులు సాధ్యమని ప్రకృతి వ్యవసాయ నిపుణులు గంగాధరం, ఎపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం లు సూచించారు. ఆదివారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రాజుల మండగిరి,రామలింగేశ్వర దేవాలయ ఆవరణంలో కార్తీక రైతు వనభోజన కార్యక్రమం ఎపి రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఉమాపతి అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ పంటల సాగులో రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, జీవ సంబంధ ఎరువులను ఉపయోగించినట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చని సూచించారు. సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్రయ్య, పంపన్న గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్, నియోజకవర్గ కార్యదర్శి బి. సురేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సందడిగా కార్తీక వనభోజనాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగర శివార్లలో యాదవ రెడ్డి బెస్త తదితర సామాజిక వర్గాలు తమ కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనబోజన కార్యక్రమాలు నిర్వహించారు. యాదవ కులస్తుల కార్తీక వన భోజన కార్యక్రమం దేవరపాడు సమీపంలోని రూపాల సంగమేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలాటం పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ చాటిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యాదవులు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో అగ్రభాగాన నిలవాలని కోరారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఎసి రామయ్య యాదవ్, రాం పుల్లయ్య, పిజి నరసింహులు, శేషపని, సింధు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

కర్నూలు నగరంలోని జిఆర్‌సి కన్వెన్షన్ హాలులో రెడ్డి కార్తిక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి. మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వి. విజయ మనోహరి, యువ నాయకుడు ఎస్‌వి. జనక్‌దత్తారెడ్డి, వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బెస్త కార్తిక మాస వనభోజన మహోత్సవం: కర్నూలు నగరంలోని బెస్త కమ్యూనిటీ హాల్ లోజరిగిన కార్తిక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్‌వి. మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోలాటం వేస్తున్న యాదవ యువతులు



ఎస్‌వి మోహన్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు

శ్రీ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె , కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

శ్రీ చక్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం డోన్‌లోని ప్రభాకర్ రెడ్డి నగర్, బుడగజంగాల కాలనీలో ఉచిత గుండె ,కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపు 2000 విలువ గల పరీక్షలు షుగర్, బిపి,ఇసిజి, 2డి ఎకో, ఉచిత కంటి పరీక్ష , ప్రముఖ వైద్యులతో కన్సల్టేషన్ పూర్తిగా ఉచితంగా అందించారు. క్రిటికల్ కేర్ , ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యులు డాక్టర్ సాదిక్ మాట్లాడుతూ కర్నూలు శ్రీ చక్ర హాస్పిటల్‌లో అన్ని ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్సు కంపెనీస్, డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ, గవర్నమెంట్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మేనేజర్ సురేంద్ర, టుడిఎకో టెక్నీషియన్ రామాంజి, ఆప్తాల్మలజీ టెక్నీషియన్ ఫైజుల్ బాషానర్సింగ్ సిబ్బంది శివ పార్వతి, సతీష్ ,అంబులెన్సు డ్రైవర్ రాజేష్, బుడగజంగం నాయకులు బాల్లయ్య, రాముడు, అన్నమయ్య, రామదాసు తదితరులు పాల్గొన్నారు.